వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 135 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-


## దేశానికి రోల్‌మోడల్‌గా

# బీసీ కులగణన





- కులగణన హామీని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్
- సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం
- భవిష్యత్ జగనగణనకు ప్రామాణికంగా సర్వే
- గాంధీభవన్‌లో పార్టీ సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్

ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామిని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. పక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి

-మిగతా 3 లో



## ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

- డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి సందర్భంగా తీపికబురు చెప్పింది. డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జూలై ఒకటో తేదీ నుంచి వర్తించనున్నది. డిసెంబర్ ఒకటిన చెల్లించే నవంబర్ జీతంతో కలిపిన పెరిగిన డీఏ ప్రభుత్వం చెల్లించనున్నది. 2022 జులై ఒకటి నుంచి ఈ నెల వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నది. సీపీఎస్

-మిగతా 3 లో



పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు దీపావళి శుభాకాంక్షలు....

## సెలవు...

నేడు దీపావళి సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున శుక్రవారం పత్రికా వెలువడదు..

పునర్దర్శనం శనివారం...

## కుర్చీకాపాడుకునేందుకే

# రేవంత్ రెడ్డి తంటాలు



- మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత
- ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం
- మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం ఇవ్వాలి
- రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద సీట్లు ఖాయం
- కేసులతో బెదిరింపులకు దిగితే భయపడేది లేదు
- మాజీమంత్రిహరీష్ రావు విమర్శలు

హైదరాబాద్

మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట

-మిగతా 3 లో



## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు కమిషన్

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ధి ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు

-మిగతా 3 లో




## అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

- 25లక్షల దీపాల వెలగింపుతో గిన్నిస్ రికార్డు
- అయోధ్య రామాలయ ప్రతిష్ఠ తరవాత తొలి ఉత్సవం
- దీపహారతితో ధగధగలాడిన సరయూ తీరం
- దోపోత్సవాన్ని ప్రారంభించిన సిఎం యోగి

అయోధ్య,

రామప్రతిష్ఠ తరవాత వచ్చిన దీపావళి వెలుగులతో అయోధ్య ధగధగలాడింది. సరయూ తీరం పులకించింది. భక్తజనం పరశించింది. దీపోత్సవంతో అయోధ్య వెలుగులు విరజిమ్మింది. దీపావళి సందర్భంగా అయోధ్యలోని సరయూ నది తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల ప్రమిదలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. రామమందిరం ప్రారంభమైన తర్వాత తొలిసారి వేడుకలు కావడంతో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గిన్నిస్ రికార్డుల్లోకెక్కేలా ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందుకు సంబంధించి 55 ఘాట్‌లలో ఏర్పాటు చేసిన ప్రమిదలను ప్రత్యేక డ్రోన్లతో

-మిగతా 3 లో



## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు


పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా

ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి

న్యూయార్క్

అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమేఉండడంతో పోటాపోటీ ప్రచారం సాగుతోంది. అటు డొనాల్డ్ ట్రంప్ , ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీయుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో

-మిగతా 3 లో



## కలకలం రేపుతున్న బాంబుల బెదిరింపు

నగరంలోని హొటళ్లకు మరోసారి బెదిరింపు కాల్స్

డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు

తిరుపతి,

ఆధ్యాత్మిక నగరి తిరుపతిలో వరుస బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. స్థానికులతోపాటు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఆందోళనకు గుర్తిచేస్తున్నాయి. నగరంలోని హొటళ్లకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. గ్యాస్, వాటర్ పైపులైన్లు,

-మిగతా 3

## కేంద్రం నిధులు దారి మళ్లించిన రేవంత్



- పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం
- రు.1200కోట్లు విడుదల చేస్తే..కేవలం 200 కోట్లు ఖర్చు
- సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్ రావు

హైదరాబాద్

గ్రామాల అభివృద్ధిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్నారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం

-మిగతా 3 లో

# తెలంగాణ సచివాలయం సెక్యూరిటీలో మార్పు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



హైదరాబాద్,
సిఎం రేవంత్ భద్రత విషయంలో మార్పులు చేసిన పోలీస్ శాఖ సచివాలయం విషయంలోనూ మార్పులను చేపట్టింది. తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది. ఇప్పుడు సచివాలయం బందోబస్తు విషయంలోనూ ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు బాధ్యతలను బదిలీ చేసింది. కాగా, గతంలో ఎస్పీఎఫ్ పర్యవేక్షణలోనే సచివాలయ బందోబస్తు కొనసాగింది. కానీ కొత్త సచివాలయం నిర్మాణం తర్వాత స్పెషల్ పోలీసులకు బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన నేపథ్యంలో తిరిగి ఎస్పీఎఫ్‌కు సెక్యూరిటీ బందోబస్తు బాధ్యతను అప్పగించారు.


# జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

పోలీసుల ఎదుట విచారణకు పాకాల హాజరు



హైదరాబాద్
జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాడి జరిగిన సమయంలో అదృశ్యమైన పాకాల బుధవారం పోలీసుల ఎదుట ప్రత్యక్షం అయ్యారు. అలాగే హైకోర్టులో ముందస్తు బెయిల్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. ఇటీవల రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహిం చారు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు

# దీపావళికి పటాకులు పేల్చొద్దు – అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ:
ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి పండుగకి పటాకులు పేల్చవద్దని ఢిల్లీవాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అయితే ఈ పండుగరోజున బాణాసంచా కాల్చితే ఏర్పడే కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు కేవలం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో భాగమే. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటాకులు పేల్చకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయి. ఇది వెలుగుల పండగే కానీ. పటాకుల్ని కాల్చి కాలుష్యాన్ని పెంచే పండగ కాదు. పటాకులు కాల్చడం వల్ల మనకెవరికీ మేలు జరగదు. మన కోసం, మన కుటుంబం కోసం%ూ% మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచించాలి. ఏ కాలుష్యం వచ్చినా.. మన పిల్లలు బాధపడతారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి జీవితం ముఖ్యమే' అని ఆయన అన్నారు..

# ఆ కుట్ర వెనుక అమిత్ షా

– సిక్కు వేర్పాటువాదుల హత్యపై కెనడా తొలిసారి బహిరంగ ఆరోపణ

–కాన్సులర్ పాత్రపై పోలీస్ కమిషనర్ సాక్ష్యం




ఒట్టావా : అమెరికా, కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో కెనడా ఉప ప్రధాని (విదేశీ వ్యవహారాలు) డేవిడ్ మారిసన్ మంగళవారం ఓ సంచలన ఆరోపణ చేశారు. తమ దేశంలోని సిక్కు వేర్పాటు వాదులను హత్య చేయడానికి లేదా భయ పెట్టడానికి జరిగిన కుట్ర వెనుక భారత హెూం మంత్రి అమిత్ షా హస్తమున్నదని ఆయన ఆరోపించారు. 'కెనడా ఎన్నికలలో, నేరపూరిత కార్యకలాపాలలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం' అనే అంశంపై స్టాండింగ్ కమిటీ విచారణ సందర్భంగా మారిసన్ ఈ వ్యాఖ్య చేశారని సీబీసీ న్యూస్ తెలిపింది. ప్రజల రక్షణ, దేశ భద్రతపై ఈ స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రజల రక్షణ, దేశ భద్రత, పోలీసింగ్, అత్యవసర నిర్వహణ, నేరాల అదుపు, సరిహద్దు రక్షణ వంటి వ్యవహారాలను చూసే కెనడా ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన చట్టాలు, విధానాలు, వ్యయ ప్రణాళికలను ఈ కమిటీ సమీక్షిస్తుంది.

## భారత ఏజెంట్ల ప్రమేయం

కెనడాలో పెద్దఎత్తున జరుగుతున్న నేరాల్లో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉన్నదని ఈ నెల 14న రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు చేసిన ఆరోపణలపై చట్టసభ సభ్యుల ఎదుట మారిసన్ సాక్ష్యమిచ్చారు. గతేడాది జూన్‌లో వాంకోవర్ సమీపంలో సిక్కు వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య జరిగిన విషయం తెలిసిందే. అసమ్మతి గళం వినిపించే భారతీయులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరిగిన ప్రచారానికి భారత్‌కు చెందిన సీనియర్ రాజకీయ నేత రూపకల్పన చేశారని, నిజ్జర్ హత్య ఈ కుట్రలో భాగమేనని గుర్తు తెలియని కెనడా అధికారులను ఉటంకిస్తూ ఈ నెల 14న వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో వచ్చిన వార్తను కమిటీ తన విచారణ సందర్భంగా ప్రస్తావించింది. సిక్కు వేర్పాటువాదులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, వారిపై దాడి చేసేందుకు అనుమతి ఇచ్చిన రాజకీయ నేత అమిత్ షాయేనని కెనడా అధికారులు గుర్తించినట్టు తెలిసింది. 'ఆ వ్యక్తి అమిత్ షాయేనా అని పాత్రికేయులు నన్ను అడిగారు. నేను ఆయనేనని ధృవీకరించాను' అని కమిటీ ఎదుట మారిసన్ చెప్పినట్టు సీబీసీ న్యూస్ తెలిపింది. ఈ ఉదంతంలో అమిత్ షా ప్రమేయంపై కెనడా నేతలు అధికారికంగా వ్యాఖ్యానించడం ఇదే మొదటిసారి.

## పోలీస్ కమిషనర్ ఏమన్నారు?

కాగా భారత దౌత్యవేత్తలు, కాన్సులర్ సిబ్బంది తమ ప్రభుత్వం కోసం సమాచారాన్ని సేకరించారని పోలీస్ కమిషనర్ మైక్ దుహేమ్ కమిటీకి తెలియజేశారు. ఈ సమాచారాన్ని ఉపయోగించుకొని కెనడాలో హింసాత్మక చర్యలు చేపట్టడానికి నేర సంస్థలకు ఆదేశాలు జారీ చేశారని దుహేమ్ చెప్పినట్టు సీబీసీ న్యూస్ వివరించింది. దక్షిణాసియా సమాజ సభ్యులకు.. ముఖ్యంగా ఖలిస్థాన్ మద్దతుదారులకు బెదిరింపులు వచ్చినట్టు ఆధారమున్నదని కూడా దుహేమ్ చెప్పారు. భారతీయ ఏజెంట్ల నుంచి ముప్పు లేదా బెదిరింపులు వస్తాయని గతేడాది సెప్టెంబర్ నుంచి 13 మంది కెనడా వాసులకు హెచ్చరికలు జారీ చేశామని ఆయన అన్నారు.

# సల్మాన్‌కు మళ్లీ బెదిరింపులు

రూ.2 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ హెచ్చరిక



ముంబయి
బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే.. సల్మాన్‌ను చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే తరహాలో ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోరు గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ (ఇటీవల హత్యకు గురైన) కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని అగంతకులు పంపిన సందేశంలో బెదిరించారు. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. 'నేను కావాలని బెదిరింపులకు పాల్పడలేదు. అనుకోకుండా జరిగిపోయింది. క్షమించండి" అని పేర్కొన్నాడు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార?ండ్ పోలీసుల సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కాగా కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోరు గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే.

# వజ్రాల వ్యాపారి సావ్జీ ఇంట్లో పెండ్లికి ప్రధాని మోడీ



అహ్మదాబాద్
గుజరాత్ వజ్రాల వ్యాపారి ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీపావళి సమయంలో తమ వద్ద పని చేసే ఉద్యోగులకు భారీగా కానుకలు ఇచ్చే వజ్రాల వ్యాపారి సావ్జీ ఢోలాకియా కుమారుడు ద్రవ్య ఢోలాకియా వివాహం ఇటీవల జరిగింది. ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని మోడీ వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ద్రవ్య, జాన్వి వివాహ బంధంతో ఒక్కటైన సందర్భంగా ప్రధాని హాజరుకావడం గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాం' అని సావ్జీ ఒక వీడియోను పోస్టు చేశారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా దుధాలా గ్రామంలో 1962 ఏప్రిల్ 12న ఓ రైతు కుటుంబంలో జన్మించిన సావ్జీ ఢోలాకియా చిన్నప్పటి నుంచి చదువు అంతంత మాత్రమే. అందుకే 13 ఏళ్ల వయసులో 4వ తరగతితోనే చదువు ఆపేశారు. తన మేనమామ దగ్గర వజ్రాల పాలిషింగ్ వర్క్ నేర్చుకున్న ఆయన.. వజ్రాల వ్యాపారం మొదలుపెట్టారు. 1992లో ముంబయిలో శ్రీ హరికష్ణ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వజ్రాల ఎగుమతులను కూడా ప్రారంభించారు. ఆ తర్వాత వెనక్కి చూసుకునే అవసరం రాలేదు. ఏటా సిబ్బంది కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కానుకలు అందిస్తూ ఆయన విశేష ప్రాచుర్యం చూరగొన్న సంగతి తెలిసిందే.

# అంతరిక్షంలోకి తొలి చైనా మహిళా వ్యోమగామి



చైనా తమ దేశం తరపున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షంలోకి పంపింది. ఈ మేరకు చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ (సిఎంఎస్ఎ) బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గన్స్ ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్ నుంచి షెంఝూ–19 మిషన్‌లో భాగంగా బుధవారం ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు తరలించినట్లు పేర్కొంది. ఇందుకోసం లాంగ్‌మార్చ్–2ఎఫ్ అనే భారీ రాకెట్‌ను వినియోగించినట్లు తెలిపింది. వ్యోమగాముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హవూజె కూడా ఉన్నారని, దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారని సిఎంఎస్ఎ తెలిపింది. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధానమైందని ప్రకటించింది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారని తెలిపింది. 2030 నాటికి చంద్రుడి పైకి చేపట్టే యాత్ర దిశగా ఈ ప్రయోగం విజయవంతమైందని సిఎంఎస్ఎ పేర్కొంది. 'వీరు వివిధ రంగాలకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహిస్తారు. మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి' అని సిఎంఎస్ఎ ప్రతినిధి చెప్పారు. ఈ ఏడాది మొత్తం 100 అంతరిక్ష ప్రయోగాలు చేసి నాసాను వెనక్కినెట్టాలని చైనా నిర్ణయించింది. విశ్వాన్ని అన్వేషించి అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదగాలని రెండేళ్లక్రితమే ఆ దేశాధ్యక్షులు జిన్‌పింగ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

# దేశానికి రోల్‌మోడల్‌గా బీసీ కులగణన

(మొదటి తరువాయి)

పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు.

# కుర్చీకాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి తంటాలు

(మొదటి తరువాయి)


కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిదండ్రులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్-1 పరీక్ష రాసేవాళు ఏమైపోవాలని అన్నారు. తాను కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు. ఏక్ పోలీసింగ్ కోసం పోలీసుల పోరు జరుపుతున్నారని.. రేవంత్ చెప్పిందే వారు అడుగుతున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండ వేయరని.. అక్కడికి ఎవరినీ వెళ్లనీయరంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## కేంద్రం నిధులు దారి మళ్లించిన రేవంత్

(మొదటి తరువాయి)

నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు.

## కలకలం రేపుతున్న బాంబుల బెదిరింపు



(మొదటి తరువాయి)

మురుగునీటి పైపుల్లో పేలుడు పదార్థాలు ఉంచామంటూ ఎనిమిది హోటళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తాజ్, బ్లిస్, మినర్వా, చక్రి, పాయ్ వైస్రాయ్, రీనెస్ట్, గోల్డెన్ దులీప్ హోటళ్లలో పోలీసులు.. డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు చేశారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఐఎస్ఐ పేరుతో మంగళవారం రాత్రి 9.30 గంటలకు ప్రారంభమైన ఈ మెయిల్స్.. అర్ధరాత్రి వరకు కొనసాగాయి. కాగా, తమిళనాడులో ఐఎస్ఐ ఉగ్రవాది జాఫర్ సాదిక్?కు జైలు శిక్ష పడటంతో ఐఎస్ఐ ఉగ్రవాదుల పేరిట ఈ బెదిరింపులు వస్తున్నాయి. తమిళనాడుతో పాటు తిరుపతిలోని హోటళ్లకు బాంబు మెయిల్స్ రావటం సమస్యగా మారింది. కంగారు పడాల్సిన అవసరం లేదని బెదిరింపు మెయిల్స్ ఎక్కడి నుంచి పంపుతున్నారనే విషయమై దర్యాప్తు జరుగుతోందని మొత్తం ఆరు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

(మొదటి తరువాయి)

ఉద్యోగులకు డీఏ బకాయిలు 10శాతం ప్రాన్ ఖాతాకు జమవుతాయి. సీపీఎస్ ఉద్యోగులకు మిగతా 90శాతం 17 వాయిదాల్లో చెల్లించనున్నారు. సీపీఎస్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 వాయిదాల్లో చెల్లించినట్లు ప్రభుత్వ పేర్కొన్నది. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులకు సైతం 17 వాయిదాల్లో చెల్లించనున్నది. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను జనవరి నుంచి 17 వాయిదాల్లో జమ చేయనున్నది. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నారు. 2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేపడతారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

(మొదటి తరువాయి)

ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పుడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటి తరువాయి)

పవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటారు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగుతుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీయులు ఓటర్లుగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరిపాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీయులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరులుగా మారి నేరుగా పరిపాలన చేయడానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరింత ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలిశాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశాయి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫ్రైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసుకున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీలకంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు.

## అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

(మొదటి తరువాయి)

గిన్నిస్ ప్రతినిధులు లెక్కించారు. 25 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు.. దాదాపు 28 లక్షల ప్రమిదలను ముందస్తుగానే ఆర్డర్ చేశారు. రామమందిరంతోపాటు పరిసర ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో 30వేల మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఓ ఘాట్ వద్ద 80వేల దీపాలతో స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవు నెయ్యితో లక్షన్నర దీపాలను వెలిగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేసి.. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మయన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియాకు చెందిన కళాకారులతో వేదిక వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఘాట్‌ల వద్ద దాదాపు 5 నుంచి 6వేల మంది అతిథుల కోసం ఏర్పాట్లు చేశారు. లైవ్ కవరేజీ కోసం పెద్ద తెరలు ఏర్పాటు చేశారు. నగరం మొత్తం దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. మొత్తంగా బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది. అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది.

# సంపాదకీయం

## న్యాయ నిర్ణయాలలో ఆ స్వతంత్రత ఏదీ?

అయోధ్యలో బాబ్రీ మసీదు తాళాలు తెరిచి, రామ్ లల్లా విగ్రహాన్ని భక్తుల సందర్శనానికి వీలు కల్పించేలా 1986లో ఫైజాబాద్ జిల్లా మెజిస్ట్రేట్ కెఎం పాండే ఆదేశాలు జారీ చేశారు. 'ఆ రోజు విచారణ జరుగుతున్నంత సేపు ఒక నల్లటి కోతి కోర్టు గది కప్పుపై కూర్చుని ఉండేది. తుది తీర్పు వినేందుకు వచ్చిన వేలాది ప్రజలు ఆ కోతికి పళ్లు, ఇతర ఆహార పదార్థాలు ఇచ్చినప్పటికీ అది ఏ మాత్రం వాటిని ముట్టుకునేది కాదు. చివరకు మసీదు తాళాలు తెరవాలని సాయంత్రం 4.40 గంటలకు తీర్పు ఇచ్చిన వెంటనే ఆ కోతి అక్కడి నుంచి మాయమైపోయింది. తీర్పు ఇచ్చిన తర్వాత నేను అక్కడి నుంచి బంగళాకు చేరుకునే సరికే ఆ కోతి ఆశ్చర్యకరంగా వరండాలో కనిపించింది. ఇది దైవిక శక్తి కాకపోతే మరేమిటి?' అని పాండే తన ఆత్మకథ 'వాయిస్ ఆఫ్ కాన్సియస్' (అంతరాత్మ స్వరం)లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ కూడా అన్నీ దైవ సంకల్పితాలని నమ్మేవారిలో ఒకరు. అయోధ్యలో వివాదాస్పద భూమిని రామమందిర నిర్మాణానికి అప్పగించి, మసీదుకోసం వేరే స్థలం కేటాయించాలన్న సుప్రీంకోర్టు తుది తీర్పు కూడా దైవ ఘటనే అని ఆయన విశ్వసించారు! అయోధ్య సమస్యకు పరిష్కారం చూపాలని తాను ఇంట్లో దేవుడి విగ్రహం ముందు కూర్చుని ప్రార్థించానని జస్టిస్ చంద్రచూడ్ కొద్ది రోజుల క్రితం మహారాష్ట్రలో ఒక సమావేశంలో వెల్లడించారు. భారతదేశంలో విశ్వాసాల విషయంలో ఒక జిల్లా మెజిస్ట్రేట్‌కూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ పెద్ద తేడా లేదని ఈ ఉదంతాలు నిరూపిస్తాయి. ఎవరు అవునన్నా, కాదన్నా, రాజ్యాంగం, రూల్ ఆఫ్ లా, చట్టాలతో పాటు మన దేశంలో మనిషి భక్తి విశ్వాసాలు, నమ్మకాలు కూడా కీలకమైన పదవుల్లో ఉన్న వారి నిర్ణయాలను ప్రభావితం చేయకతప్పదు. చాలా అరుదైన వ్యక్తులు మాత్రమే తమ వ్యక్తిగత విశ్వాసాలను, నమ్మకాలను పక్కన పెట్టి తాము తీసుకున్న నిర్ణయాలు ఈ రాజ్యాంగం ప్రకారం, దేశ చట్టాల ప్రకారం సరైనవా కాదా అని మాత్రమే చూస్తారు. వచ్చే వారం పదవీవిరమణ చేయనున్న జస్టిస్ చంద్రచూడ్ రెండేళ్ల పనితీరును అంచనా వేయాలంటే ఆయన ఈ రెండేళ్లలో ఇచ్చిన తీర్పులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన వ్యవహరించిన తీరును పరిశీలించాల్సి ఉంటుంది. 'ప్రజాస్వామ్య వ్యవస్థలో మాకు మా విధుల గురించి బాగా తెలుసు. రాజకీయ కార్యనిర్వాహక వర్గానికీ వారి విధుల గురించి తెలుసు. ఏ న్యాయమూర్తీ న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ముప్పు రానివ్వరు.' అని జస్టిస్ చంద్రచూడ్ ఇటీవల ముంబైలో లోక్‌సత్తా నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన నివాసానికి వచ్చి పూజలు చేసిన విషయం వివాదాస్పదం కావడం గురించి మాట్లాడుతూ ఆయన ఈ వివరణ ఇచ్చారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే జస్టిస్ చంద్రచూడ్ ఈ వ్యాఖ్య ద్వారా ప్రభుత్వం తరఫున కూడా వివరణ ఇచ్చారు. న్యాయమూర్తి తనకు తన విధుల గురించి తెలుసని చెప్పుకోగలరు కాని ఇతరులకు కూడా తమ విధుల గురించి తెలుసని ఎలా చెప్పగలరు? రాజ్యాంగాన్ని సుప్రీంకోర్టు పరిరక్షిస్తుందని మన రాజ్యాంగవేత్తలు, న్యాయనిపుణులు భావిస్తారు. సుప్రీంకోర్టు తొలి దశకంలో (1950–60) కనియా, పతంజలి శాస్త్రి, మెహర్‌చంద్ మహాజన్, ముఖర్జీ, ఎస్‌ఆర్ దాస్ వంటి ప్రముఖుల నాయకత్వంలో రాజ్యాంగంలోని మూడు విభాగాల మధ్య ఖచ్చితమైన సమతుల్యం ఏర్పడేలా చూశారు. ఆ తర్వాతి దశకంలో (1960–70) నెహ్రూ మరణానంతరం ఏర్పడిన రాజకీయ అస్థిరత, ఆర్థిక అస్థిరత్వం అవినీతి పెచ్చరిల్లడం తదితర పరిస్థితుల్లో సుప్రీం తన భూమికను తాను నిర్వచించుకుంది. ఈ కొత్త మార్పుకు తెలుగువాడైన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కోకా సుబ్బారావు సారథ్యం వహించారు. గోలక్‌నాథ్ కేసు, ప్రీవీ పర్సు కేసు, బ్యాంకు జాతీయీకరణ కేసులపై చరిత్రాత్మక తీర్పులు ఇదే కాలంలో వచ్చాయి. రాజకీయ గుత్తాధిపత్యానికి ఈ తీర్పులు అడ్డుకట్ట వేసి ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశాయి. ఈ కేసులను చెల్లకుండా చేసేందుకు 1971 తర్వాత పార్లమెంట్ రాజ్యాంగ సవరణలు చేసింది. ఈ కాలంలో కూడా కోర్టులు ప్రభుత్వాన్ని ప్రతిఘటించాయి. కేశవానంద భారతి కేసులో ప్రాథమిక హక్కులతో పాటు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంట్‌కు లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పు తర్వాత ఈ దేశంలో సర్వోన్నత న్యాయస్థానం అధికారాలను తగ్గించేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ కోర్టు తట్టుకుని నిలబడింది. ఎమర్జెన్సీ అనంతరం 1977లో జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1978లో మనేకా గాంధీ కేసులో కోర్టు వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. మినర్వా మిల్, వామనరావు కేసుల్లోనూ రాజ్యాంగంలోని మౌలిక స్వరూపానికి కోర్టు రక్షణలు కల్పించింది. 1980 తర్వాత కోర్టులు పేదలు, నిస్సహాయులు, అణగారిన వర్గాల తరఫున నిలబడేందుకు, ఖైదీల ప్రయోజనాలు కాపాడేందుకు, రూల్ ఆఫ్ లాను కాపాడేందుకు ప్రాధాన్యతనిచ్చాయి. ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)కు ఇదే కాలంలో ప్రాచుర్యం లభించింది. భగవతి, కృష్ణయ్యర్, దేశాయి, చిన్నప్పరెడ్డి, జస్టిస్ థాకర్ లాంటి వారు ఒక టీమ్‌గా పనిచేసి సుప్రీంకోర్టు ఔన్నత్యాన్ని పెంచారు. 1990వ దశకంలో కూడా ఇందిరా సహానీ, ఎస్‌ఆర్ బొమ్మై, విశాఖ, సమతా, మోహినీ జైన్ తదితర కేసుల్లో కీలకమైన తీర్పులు వచ్చాయి. రిజర్వేషన్లు కల్పించడం, రాష్ట్రపతి పాలనను దుర్వినియోగం చేయడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు అరికట్టడం, ఆదివాసీ ప్రాంతాలను మైనింగ్ దోపిడీ నుంచి పరిరక్షించడం, చదువుకునే హక్కును జీవించే హక్కుగా మార్చడం మొదలైన అంశాలపై అనేక కీలక తీర్పులు వెలువడ్డాయి. సంస్కరణల అనంతరం కోర్టు తీర్పుల స్వరూప, స్వభావాలు మారినప్పటికీ ప్రైవసీ, మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ వంటి అంశాలపై కీలకమైన తీర్పులు వెలువడ్డాయి. జస్టిస్ వెంకటాచలయ్య లాంటి ప్రధాన న్యాయమూర్తులు ప్రధానమంత్రులను సుప్రీంకోర్టుకు ఆమడ దూరంలో ఉంచారు. ఆయన తర్వాత జస్టిస్ జెఎస్ వర్మ, జస్టిస్ దీపక్ మిశ్రా వంటి వారు కీలకమైన తీర్పులను వెలువరించారు. మూక ఊచకోత లాంటి వాటిని తీవ్రంగా గర్హించడంతో పాటు స్త్రీలు, గే ల విషయంలో చెప్పుకోదగ్గ తీర్పులు ఇచ్చిన జస్టిస్ దీపక్ మిశ్రాను విలేఖరుల సమావేశంలో విమర్శించిన జస్టిస్ గొగోయ్ తర్వాతి కాలంలో వివాదాస్పదుడై పదవీ విరమణ అనంతరం రాజ్యసభ సభ్యత్వాన్ని పొందారు. నిజానికి తెలుగువాడైన జస్టిస్ రమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీబాధ్యతలు చేపట్టే నాటికి ఆయనకు ముందున్న ముగ్గురు సిజెలు సుప్రీంకోర్టు ప్రమాణాలను తగ్గించారనే విమర్శలు ఉండేవి.

# దీపాల వెలుగుల పరమార్థమే దీపావళి

దీపావళి అంటే దీపముల వరుస. చీకటి నుంచి వెలుగులోకి రావడం అనేది అంతరార్థం. మనచుట్టూ ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళి. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి. నరక చతుర్దశి రోజున అభ్యంగన స్నానం చేయాలి. అమావాస్య కనుక ప్రపంచమంతా చీకట్లు ఆవరించి ఉంటాయి. ఈ చీకట్లను పాదోలేందుకు దీపాలు వెలిగించాలన్న ఆలోచనతోనే దీపావళి జరుపుతారు. దీపాల వెలుగుల కారణంగా చీడపీడలు, పురుగూ పుట్రా, అడవి జంతువుల భయం ఉండదన్న భావన కూడా ఉంది. నరకాసురుడు మరణించిన రోజుగా నరకచతుర్దశినీ, దీపావళినీ వేడుక చేసుకుంటాం. ఈ పండుగ నుంచి మనం గ్రహించాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ పండుగను నరకాసుర వధకు సంకేతంగా కాదు, మన లోపల ఉన్న దోషాలను తొలగించుకోవడానికి ఒక సంకల్పంగా జరుపుకోవాలి. అప్పుడే అది నిజమైన దీపావళి అవుతుంది. లేకపోతే డబ్బు ఖర్చు, నూనె ఖర్చు, టపాకాయల ఖర్చు తప్ప ప్రయోజనం ఉండదు. నరకం వలన భయం లేకుండా నరక చతుర్దశి నాడు స్నానం చెయ్యాలని నరక చతుర్దశి గురించి యమధర్మరాజుని ఉద్దేశించి చెప్పినట్లు భవిష్య పురాణం చెబుతోంది. శ్రీరాముడు ఆశ్వయుజ మాసంలో విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించి అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడయ్యాడు. మహావిష్ణువు వామనావతారం ఎత్తి బలిచక్రవర్తిని పాతాళ లోకానికి పంపించాడు. అయినప్పటికీ బలి శ్రీహరినే ధ్యానిం చాడు. దానికి సంతోషించిన శ్రీహరి 'నీవు దీపావళి రోజున పాతాళ లోకం నుంచి భూలోకానికి వచ్చి ఈ ఒక్కరోజు పరిపాలన చెయ్యి' అన్నాడు. ఆ రోజు వెలిగించే దీపాలకే బలిదీపం అని పేరు. వరాహావతారం లో విష్ణుమూర్తికి, భూదేవికి జన్మించినవాడే నరకాసురుడు. బ్రహ్మ వల్ల వరాలు పొంది దేవతల్ని బాధ పెట్టాడు. దేవతలందరూ దేవేంద్రుని వద్దకు వెళ్లి తమ బాధ చెప్పుకోగా దేవేంద్రుడు దేవతలందరితో కలిసి విష్ణు మూర్తి వద్దకు



వెళ్లి ప్రార్థించగా శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకుడిని వధించారు. భూదేవి కూడా నరకుడి మరణానికి బాధపడలేదు. ఆమె అతనొక్కడికే తల్లి కాదు, భూమి మీద జీవించే ప్రతివారికి తల్లే కదా. పుత్ర శోకాన్ని మరచి నరకుని పేరు మీద పండుగగా ప్రజలు జరుపుకోవాలని శ్రీమహావిష్ణువుని ప్రార్థించింది. అదే నరక చతుర్దశి. ఆ తర్వాత రోజే ఆనందోత్సాహాలతో జరుపుకునే దీపావళి పండుగ. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నింపే పండుగ దీపావళి. చీకటిపై వెలుగు, చెడుపైన మంచి, అజ్ఞానం మీద జ్ఞానం సాధించిన గెలుపునకు ప్రతీక ఈ పండుగ. దీపావళి పండుగ అంటే ప్రముఖంగా గుర్తొచ్చేవి పట్టుబట్టలు, పిండివంటలు, బాణాసంచా, దీపాల కాంతులు. దేశ ప్రజలు తమదైన శైలిలో పండుగను ఒక్కో చోట ఒక్కో విధంగా చేసుకుంటారు. ఉత్తర, దక్షిణ భారత ప్రజలు తమదైన సంప్రదాయాలతో, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారు. అయితే ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో పండుగ జరుపుకునే పద్ధతులలే కాదు అందుకు గల కారణాలు కూడా వేరు. పండుగ ఎందుకు జరుపుకుంటున్నారనే దానిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో కథ ప్రచారంలో ఉంది. శ్రీ మహావిష్ణువు వరాహ అవతారంలో ఉండగా వరాహస్వామి, భూదేవిలకు అసుర సంధ్యా సమయంలో నరకుడు జన్మిస్తాడు. తపస్సుతో శివుడి చేత వరం పొంది దేవమానవులను చిత్రహింసలకు గురి చేస్తుంటాడు. నరకాసురుడు తల్లి చేతుల్లోనే చంప బడాలనే వరం పొందిన కారణంగా ఎదురులేని వాడై లోకాలను ముప్పతిప్పలు పెడుతుంటాడు. దీంతో భయాందోళనకు గురైన



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

దేవతలు శ్రీ మహావిష్ణువుని శరణువేడుతారు. వారికి అభయమిచ్చిన విష్ణువు భూదేవీ సమేతంగా శ్రీ కృష్ణ సత్యభామలుగా భూలోకంలో జన్మిస్తారు. నరకుని దురాగతాలు పెచ్చుమీరిన అనంతరం శ్రీకృష్ణుడు నరకుడిపై యుద్ధం ప్రకటిస్తాడు. భార్య సత్యభామను వెంటతీసుకెళతాడు. అక్కడి ఇరు వర్గాలకు భీకర యుద్ధం జరుగుతుంది. చివరకు నరకుడి వరం కారణంగా తల్లి అయిన సత్యభామ చేతిలోనే మరణిస్తాడు. దీంతో అతడి చెరలో ఉన్న దేవమానవులకు విముక్తి దొరకుతుంది. నరకాసురుడు మరణించాడన్న ఆనందంలో ప్రజలు దీపాలు వెలిగించి, బాణాసంచా పేల్చి పండుగ చేసుకున్నారు. శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారమైన రామచంద్రుడు.. సీతను అపహరించిన రావణుడితో భీకర యుద్ధం చేస్తాడు. ఈ యుద్ధంలో రావణుడు మరణిస్తాడు. అప్పటికే రాముడి 14 ఏళ్ల వనవాసం ముగుస్తుంది. దీంతో రాముడు.. సీత,లక్ష్మణ,ఆంజనేయ సమేతంగా అయోధ్యకు తిరిగి వెళతాడు. అనంతరం రాముడు పట్టాభిషిక్తుడవుతాడు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఆనందంతో పండుగ జరుపుకున్నారు. గదిని ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళ అని పెద్దల ఉవాచ. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి.

# దెబ్బకు దెబ్బ!



ఇరాన్ క్షిపణి దాడికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసిన ఇజ్రాయెల్ అధినేత బెంజమీన్ నెతన్యాహూ మూడువారాల తరువాత దానిని నెరవేర్చారు. శనివారం తెల్లవారుజామున, ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలమీద వందలాది విమానాలతో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. అక్టోబర్ 1న రెండువందల మిసైళ్ళు ప్రయోగించి, ఇజ్రాయెల్‌ను గతంలో కంటే గట్టిదెబ్బే కొట్టిన ఇరాన్‌కు, ఘాటుగా, ధీటుగా జవాబు చెప్పాలన్న ఒత్తిడి నెతన్యాహూ మీద బలంగా ఉంది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టులాంటి చమురు కేంద్రాలను సర్వనాశనం చేయాలని, అణుకేంద్రాలను కూల్చడానికి ఇంతకుమించిన తరుణం ఉండబోదని నెతన్యాహూకు మద్దతు ఇస్తున్న మిత్రపక్షాలు వీరంగం వేశాయి. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో, నలుదిక్కులా విసిరేసినట్టు ఉన్న ఇరాన్ అణుస్థావరాలను దెబ్బతీయడం ఇజ్రాయెల్‌కు కష్టమే కానీ, ఇజ్రాయెల్ ప్రతీకారంలో చమురుస్థావరాలు ప్రధానంగా దెబ్బతింటాయని అప్పట్లో విశ్లేషణలు వెలువడ్డాయి అయితే, ఎంతో ఆలస్యంగా ప్రతీకారం తీర్చుకున్నప్పటికీ, ఇజ్రాయెల్ ఇప్పటి దాడి రక్షణరంగ నిపుణులకు సైతం ఆశ్చర్యం కలిగించింది. కొద్దిమంది సైనికులు తప్ప, ప్రధానంగా పౌరులకు ప్రమాదం వాటిల్లకుండా అనేక గంటలపాటు సాగిన ఈ దాడిలో సైనికస్థావరాలు, ఆయుధాగారాలు బాగా దెబ్బతిన్నాయి. చమురు క్షేత్రాలు, అణుక్షేత్రాల జోలికి ఇజ్రాయెల్ పోలేదు. కానీ, క్షిపణి తయారీలో వాడే ఇంధనం ఉత్పత్తి కేంద్రాన్ని ధ్వంసం చేసింది, మిసైల్, డ్రోన్ తయారీ కేంద్రాలు నాశనమైనాయి. ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టామని, నష్టం నామమాత్రమని ఇరాన్ అంటున్నప్పటికీ, ఇజ్రాయెల్ దెబ్బకు ఇరాన్ మరో రెండేళ్ళవరకూ తన అణుకార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోలేదని కొన్ని విశ్లేషణలు అంటున్నాయి. ఇరాన్ గగనతల రక్షణవ్యవస్థ ఎంత బలహీనంగా ఉన్నదో ఈ దాడి తేల్చేసింది. చేతకాక కాదు, ఒక హెచ్చరికగా మాత్రమే ఈ దాడి చేశానని ఇజ్రాయెల్ చెప్పదల్చుకున్న విషయం సుస్పష్టం. కానీ, దెబ్బకు దెబ్బ అనే ఈ విషవలయం ఇప్పట్లో ఆగేది కాదు. ఈ ప్రకటిత దాడి పశ్చిమాసియాను మరింత ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి నెట్టేసింది. ఇరాన్‌కు శక్తిలేదని కాదు కానీ, అమెరికా అండ, అమ్ములపొదిలో అత్యాధునికమైన ఆయుధాలూ ఉన్న ఇజ్రాయెల్‌తో పోరాడటం ఇరాన్‌కు అంతసులువు కాదు. ఇరాన్‌ను ఆంక్షలతో చుట్టేసి, ఆర్థికంగా నలిపేసి, సొంతంగా హెలికాప్టర్ విడిభాగాలను కూడా తయారుచేసుకోనివ్వని అమెరికా, మరోపక్క ఇజ్రాయెల్‌కు ఎఫ్%–%35 వంటి అధునాతన యుద్ధవిమానాలు ప్రసాదించిన విషయం తెలిసిందే. అమెరికాతో పాటు పశ్చిమ దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు కొమ్ముకాస్తుంటే, ఇరాన్ పక్షాన రంగంలోకి దిగేందుకు దాని మిత్రదేశాలని అంటున్న చైనా, రష్యాలు సైతం సందేహిస్తున్నాయి. అయినా, ఇటీవల ఇజ్రాయెల్ తనకు చేసిన వరుస అవమానాలకు ఇరాన్ స్పందించింది. జూలైలో హమాస్ పొలిటికల్ చీఫ్ ఇస్మాయెల్ హనియేను టెహ్రాన్‌లో హత్యచేయడం, మరుసటి నెల హిజ్బొల్లా అధినేత హసన్ నస్రల్లాను చంపేయడం వంటి చర్యల ద్వారా ఇరాన్‌ను ఇజ్రాయెల్ అవమానించింది, సవాల్ విసిరింది. దీనికి ప్రతిగా క్షిపణిదాడులు జరుపుతూ ఇది సంకేతాత్మక చర్య మాత్రమేనని, ఇక చాలునని ఇరాన్ ఓ మాటన్నది. అంతమాత్రాన ఇజ్రాయెల్ తిరిగి ప్రతీకారం తీర్చుకోకుండా ఉండదు కానీ, ఎంతగా దెబ్బతిన్నప్పటికీ, ఎంతోకొంత తిరిగి దెబ్బతీయగలస్థితిలో ఇరాన్ ఉంటుందన్న విషయాన్ని మిగతా ప్రపంచం కూడా గుర్తుపెట్టుకోవాలి. ఇరాన్ తలుచుకుంటే అంతర్జాతీయ చమురు సరఫరా వ్యవస్థ సైతం దెబ్బతినిపోవచ్చు. ఇప్పటివరకూ సాగిన పోరాటంలో ఇజ్రాయెల్‌దే పైచేయి అయినమాట నిజం. పాశ్చాత్యదేశాల ఆర్థిక, ఆయుధ సహకారంతో అది ఏకకాలంలో అనేకమంది శత్రువులతో యుద్ధం చేస్తోంది, పైచేయి సాధించింది. గాజాలో ఆరంభమైన యుద్ధాన్ని హమాస్, హిజ్బొల్లా, హౌతీల మీదుగా ఇరాన్ వరకూ విస్తరించింది. శత్రుశేషం ఉండనివ్వనంటూ ఇజ్రాయెల్ ఏడాదికి పైగా సాగిస్తున్న యుద్ధాన్ని ఇలా నిరవధికంగా కొనసాగనివ్వడం ప్రమాదం. ఈ నెల 17న హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ మరణించగానే, ఇజ్రాయెల్ ఇక ఈ శుభవార్తతో యుద్ధం ఆపివేయాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఓ మాటన్నారు. కానీ, అటు హమాస్, ఇటు ఇజ్రాయెల్ పాతపాటే పాడుతూ యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల తరువాతైనా ఈ పరిస్థితిలో మార్పువస్తే బాగుండును.

# గాంధీ భవన్ లో కుల గణనపై
## అవగాహన సమావేశం



పజా స్వేచ్ఛ

తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ గారు కూడా తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అడ్డంకులు వచ్చినా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంలో సోనియమ్మ సఫలీకృతం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నెరవేర్చారు. గాంధీ కుటుంబం ఒక మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టడం ఇక్కడున్న ప్రతీ ఒక్కరి బాధ్యత ఒవంత్ రెడ్డి రెడ్డినా, మహేష్ గౌడ్ గౌడా అనేది కాదు.. మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం. రేవంత్ రెడ్డి కి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు.. కాంగ్రెస్ పార్టీనే రేవంత్ రెడ్డికి గుర్తింపు ఇచ్చింది. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది.. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే మరో చర్చకు తావు లేదు... చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు పార్టీ ద్రోహులే. పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం.. పార్టీ విధానాన్ని అమలు చేయడమే మన ప్రభుత్వ విధానం అందుకే కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీతో సంబంధం ఉన్న నిరంజన్ గారిని బీసీ కమిషన్ చైర్మన్ గా నియమించుకున్నాం. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా... ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ క్యాడర్, లీడర్స్ పై ఉంది. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది అబ్జర్వర్స్ ను నియమించాలని సూచిస్తున్నా బాధ్యతగా పని చేయండి... మీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుంది.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా వారిని పార్టీ క్షమించదు. దేశానికి తెలంగాణ ఒక మోడల్ గా మారాలి.. ఆ దిశగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. తెలంగాణ మోడల్ దేశంలో రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేసేలా ఉంటుంది. నవంబర్ 31లోగా కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలి. తెలంగాణ నుంచే నరేంద్రమోదీపై యుద్ధం ప్రకటించాలి. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు.. ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిది.. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానం. భవిష్యత్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన మోడల్ ను పరిగణనలోక



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## గాంధీభవన్ లో ప్రారంభమైన కుల గణనపై సమావేశం ..





పజా స్వేచ్ఛ

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం.. పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఏఐసీసీ నాయకులు కొప్పుల రాజు గారు సమావేశంలో కులగనన ప్రాధాన్యత వివరిస్తున్నారు.. మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ.. టీపీసీసీ అధ్యక్షులు. కులగణన కార్యక్రమం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి . రాష్ట్రంలో చేపట్టబోయే ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలవబోతుంది.. ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త కీలకంగా తీసుకోవాలి.. రాహుల్ గాంధీ గారు సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. భారత్ జోడో యాత్ర లో రాహుల్ గాంధీ కులాఘననపై స్పష్టమైన ప్రకటన చేశారు.. ఏఐసీసీ. అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కులగణన చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు కులాఘననపై సాహసోపేత కార్యక్రమాలు తీస్కున్నారు. దీనికి పార్టీ సంపూర్ణంగా అండగా నిలబడి కార్యక్రమాలు చేపట్టాలి. నవంబర్ 2న 33 జిల్లాలో కులగణనపై డీసీసీ అధ్యక్షులు సమావేశాలు ఏర్పాటు చేసి పెద్దఎత్తున ప్రజల్లోకి తీస్కెళ్లాలి.. విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల ఘనన పై ఎలాంటి అనుమానాలు ఉన్న గాంధీభవన్ లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సమాచారం ఇస్తాము..



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## బీఆర్ఎస్ సీనియర్ నేత కన్నుమూత

- సంతాపం తెలిపిన పలువురు నేతలు
- పెద్ద దిక్కును కోల్పోయిన గౌతాపూర్ గ్రామం

చిలిపిచేడ్ అక్టోబర్ 30 పజా స్వేచ్ఛ

చిలిపిచేడ్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సొమ్మన్నగారి మాణిక్యరెడ్డి మంగళవారం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఏఐజీ హాస్పిటల్ లో మృతి చెందారు.గౌతాపూర్ గ్రామానికి చెందిన మాణిక్యరెడ్డి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని గ్రామస్తులు తెలిపారు.ఉమ్మడి కౌడిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా,సొసైటీ బ్యాంకు డైరెక్టర్ గా ఆయన గతంలో ప్రజలకు సేవలందించారు.గ్రామంలోని ప్రతిఒక్కరితో కలిసిమెలిసి ఉండే ఆయన మరణించడంతో గ్రామంలో ఒక్కసారిగా



విషాదఛాయలు అలుముకున్నాయి.చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలుపుకునే పోయే గుణం ఉన్న మాణిక్యరెడ్డి మరణంతో గౌతాపూర్ గ్రామం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

- అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే ముఖ్య నేతలు

ఎన్నో ఏండ్లుగా రాజకీయ రంగంలో ఉంటూ ప్రజలకు తన వంతు సహాయం చేస్తూ సేవలందించిన మాణిక్యరెడ్డి అంత్యక్రియలను తన స్వగ్రామమైన గౌతాపూర్ నిర్వహించారు.ఈ అంత్యక్రియలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శేషసాయి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,తదితర ముఖ్య నేతలు అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.ప్రజల మనిషి మరణించడంతో ఒక్కసారిగా గౌతాపూర్ గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది.

## గంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా బీఆర్ఎస్ నాయకులు.



జగిత్యాల రూరల్, పజా స్వేచ్ఛ

జగిత్యాల రూరల్ మండలం జాబితపూర్ గ్రామం మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారు గంగారెడ్డి ఇటీవల హత్యకు గురి కాగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత లు జాబితా పూర్ లోని వారి స్వగృహంలో దివంగత కాంగ్రెస్ నేత గంగారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్నశ్రీనివాస్,మాజీ ఏ ఎం సీ చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్,రూరల్ మండల సమన్వయ కమిటీ నాయకులు పడిగేల గంగారెడ్డి,ఆసిఫ్,అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్,రాయికల్ మండల మహిళ అధ్యక్షురాలు స్పందన,నాయకులు స్వామి రెడ్డి,షఫీ తదితరులున్నారు.

## జీవిత సాఫల్య పురస్కార దరఖాస్తులకు ఆహ్వానం.

-ఆఖరు తేదీ నవంబర్ 15

జగిత్యాల టౌన్, పజా స్వేచ్ఛ



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ (టాస్కా)ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వయోధికుల సంక్షేమం, వృద్ధాశ్రమాలు, ఆనాదాశ్రమాల నిర్వహనలో సేవలు అందించడం,సామాజిక సేవా కార్యక్రమాలల్లో పాల్గొనే విశిష్ట వయోధికులకు "జీవితకాల సాఫల్య పురస్కారం" ను టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో రాష్ట్ర సంక్షేమ మంత్రి సీతక్క ,ఎమ్మెల్సీ కోదండ రాం చేతుల మీదుగా ఇచ్చి సత్కరించడం జరుపబడునని బుధవారం ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ఈ పురస్కారములకు అర్హులైన వారు తగు సేవల ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లు,తదితర పూర్తి వివరాలతో తమ దరఖాస్తును నవంబర్ 15 లోగా ఇంటి నెంబర్.1-7-54,జై సంతోషి నగర్ ,స్ట్రీట్ నెంబర్.8,హబ్సిగూడ ,హైదరాబాద్ 500007 అడ్రెస్ కు పంపగలరని కోరారు.టాస్కా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 11 న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించే కార్యక్రమంలో జీవిత కాల సాఫల్య పురస్కారం ఇచ్చి సత్కరించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8074809095 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వెల్లడించారు.

## మరో పథకం అమలుకు సిద్ధమైన కాంగ్రెస్.. నేడు కీలక ప్రకటన?



పజా స్వేచ్ఛ

మరో పథకం అమలుకు సిద్ధమైన కాంగ్రెస్.. నేడు కీలక ప్రకటన?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో పథకం అమలుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.దీపావళి కనుకగా మహిళలకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పనుంది.మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందించే పథకం అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈ పథకానికి సంబంధించిన విధి విధానాల రూపకల్పనపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చర్చించినట్లు తెలుస్తుంది.దీనిపై బుధవారం సాయంత్రంలోగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి


ప్రజా స్వేచ్ఛ
యజమాన్యం తరపున
తెలుగు ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
తరిగొప్పుల అమరేందర్
ప్రజాపతి
తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ
సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్
ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# బిజినెస్

## తగ్గిన కార్ల అమ్మకాలు.. మారుతి లాభాల స్పీడ్‌కు బ్రేక్

**క్యూ2లో 18 శాతం తగ్గి రూ.3,102 కోట్లకు పరిమితం**




మారుతి సుజుకీ లాభాల స్పీడ్‌కు బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,102 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది రూ.3,786 కోట్లతో పోలిస్తే 18 శాతం తగ్గింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను ఉపసంహరించుకోవడంతోపాటు డెట్ మ్యూచువల్ ఫండ్లపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను రేట్లలో మార్పుల కారణంగా లాభాలపై ప్రతికూల ప్రభావం చూపాయని కంపెనీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. రూ.10 లక్షల లోపు ధర కలిగిన వాహన విక్రయాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తున్నదని, దేశీయ వాహన విక్రయాల్లో 80 శాతానికిపైగా వాటా వీటిదేనన్నారు. ఆదాయంలోనూ నిరాశే ఎదురైంది. ఏడాది క్రితం రూ.37,339 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం ఈసారికిరూ.37,449 కోట్లకే పెరిగింది.

## పడకేసిన కీలక రంగాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:కీలక రంగాల్లో నిస్తేజం కొనసాగుతున్నది. గత నెలకుగాను ఎనిమిది కీలక రంగాల్లో వృద్ధి 2 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 9.5 శాతం వృద్ధితో పోలిస్తే భారీగా తగ్గిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఆగస్టులో మైనస్ 1.6 శాతం నమోదైన వృద్ధి ఆ మరుసటి నెలలో పుంజుకోవడం విశేషం. క్రూడాయిల్, సహజ వాయువు, విద్యుత్ రంగాల్లో ప్రతికూల వృద్ధి నమోదు కావడం వల్లనే కీలక రంగాల్లో నిస్తేజం నెలకొన్నదని తెలిపింది. అలాగే బొగ్గు, ఎరువులు, స్టీల్ రంగాలు తిరిగి కోలుకోవడం వల్లనే ఈ మాత్రమైన వృద్ధిని సాధించాయి. సిమెంట్ రంగం 7.1 శాతం, రిఫైనరీ 5.8 శాతం వృద్ధిని సాధించాయి.

# భారీగా పెరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. మార్చి నుంచి సెప్టెంబర్ మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషల్ సెటిల్‌మెంట్స్ నుంచి 102 టన్నుల బంగారాన్ని బదిలీ చేసుకుంది. దీంతో ఆర్‌బీఐ బంగారం నిల్వలు 855 మెట్రిక్ టన్నులకు చేరాయి. ఈ విషయాన్ని ఆర్‌బీఐ హాఫ్ ఇయర్ నివేదిక వెల్లడించింది. ఇందులో స్వదేశంలో 510.5 టన్నులు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 324 మెట్రిక్ టన్నుల నిల్వ ఉన్నది. ఇక మరో 20.26 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో ఆర్‌బీఐ వద్ద ఉందని నివేదిక పేర్కొంది. మొత్తం విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా మార్చి 2024 చివరి నాటికి 8.15 శాతం నుంచి సెప్టెంబర్ 2024 చివరి నాటికి దాదాపు 9.32 శాతానికి పెరిగింది.మార్చి 2024 నాటికి ఆర్‌బీఐ వద్ద 822.10 టన్నుల బంగారం ఉన్నది. ఇందులో దేశీయంగా 408.31 టన్నులు, 387.26 టన్నులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ ఉన్నది.




26.53 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో ఉంది. ఈ సంవత్సరం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి ఆర్‌బీఐ వంద టన్నుల బంగారాన్ని భారత్‌కు దిగుమతి చేసుకున్నది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ వద్ద 822.10 టన్నుల గోల్డ్ నిల్వలు ఉన్నాయి. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా ఆర్బీఐ విదేశాల్లో ఉంచిన బంగారం నిల్వలను భారత్‌కు దిగుమతి చేసుకుంటున్నది. దాంతో బంగారం సేఫ్‌గా ఉంటుందని అంచనా వేస్తున్నారు. సెప్టెంబర్ 2022 నుంచి భారత్ ఇప్పటి వరకు 214 టన్నుల బంగారాన్ని ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది.

# కాస్ట్రోల్ ఇండియా ఎండీగా కేదార్

**హైదరాబాద్:** ప్రముఖ లూబ్రికెంట్ తయారీదారు అయిన క్యాస్ట్రోల్ ఇండియా నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా కేదార్ లేలే నియమితులయ్యారు. నవంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారని ఆ కంపెనీ తెలిపింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్)లో రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత కేదార్ కాస్ట్రోల్‌లో చేరారు. హెచ్‌యూఎల్‌లో ఆయన చివరిగా కంపెనీకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. దక్షిణాసియాలోని సేల్స్ అండ్ కస్టమర్ డెవ లప్‌మెంట్‌కు బాధ్యత వహించారు. సంస్థను వృద్ధిలో నడిపించడంలో అతని అపార అనుభవం తమ సంస్థకు కలిసి రానుందని కాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ చైర్మెన్ రాకేష్ మఖిజా పేర్కొన్నారు.ంది.



# రిటెన్షన్ లిస్ట్‌కు నేడు తుది గడువు..


రిటైన్ ప్లేయర్ల లిస్ట్‌ను సమర్పించడానికి ఫ్రాంచైజీలకు మరికొన్ని గంటలు మాత్రమే గడువు ఉంది. గురువారం సాయంత్రం 5 గంటలలోపు తమ రిటెన్షన్ లిస్ట్‌ను సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రిటెన్షన్ రూల్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మీ కోసం.. ఓ ఫ్రాంచైజీ ఆరుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకోవచ్చు. అందులో గరిష్టంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు మాత్రమే ఛాన్స్. ఆరుగురిని నేరుగా రిటైన్ చేసుకోవచ్చు లేదా ఆర్‌టీఎమ్ కార్డ్‌తో వేలంలో సొంతం చేసుకోవచ్చు. ఇందులో విదేశీ ప్లేయర్లకు ఎలాంటి పరిమితి లేదు. అంటే మొత్తం అయిదుగురు ఫారెన్ ప్లేయర్లను (క్యాప్డ్ ప్లేయర్ల రూల్‌తో) కూడా అట్టిపెట్టుకోవచ్చు. నేరుగా రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు ఆయా ఫ్రాంచైజీలు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, అయిదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ.18 కోట్లు, రూ.14 కోట్లు చెల్లించాలి. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ను అట్టిపెట్టుకుంటే మాత్రం రూ.4 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది."ఓ భారత ప్లేయర్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా




ఇలా పరిగణిస్తారు. గత అయిదేళ్ల క్యాలెండ్ ఇయర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఏ ఫార్మాట్‌లో అయినా తుదిజట్టులో కూడా చోటు దక్కించుకోని ఆటగాళ్లు, అలాగే ఆ సదరు ప్లేయర్లు బీసీసీఐతో సెంట్రల్ కాంట్రక్ట్ కూడా లేకుండా ఉంటే అన్‌క్యాప్డ్‌గా పరిగణిస్తారు. ఇది భారత ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది" ఫ్రాంచైజీ పర్స్ వ్యాల్యూను రూ.120 కోట్లకు పెంచారు. రిటెన్షన్ స్లాబ్‌ల ద్వారా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లను రిటైన్ చేసుకుంటే రూ.75 కోట్లు చెల్లించాలి. మరో అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ను కూడా తమ ఫ్రాంచైజీతో కొనసాగించాలంటే రూ. 4 కోట్లు వెచ్చించాలి. అయితే ఆ సందర్భంలో సదరు ఫ్రాంచైజీ రూ.41 కోట్లతోనే మెగా వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది.రిటెన్షన్ ధరకు బదులుగా వేలంలో ప్లేయర్లను ఎలాంటి పరిమితి లేకుండా నిబంధనలకు అనుగుణంలో ఆర్‌టీఎమ్‌తో దక్కించుకునే అవకాశం కల్పించారు. అయితే ఈ సారి ఆర్‌టీఎమ్ రూల్స్‌లో ఓ మార్పు ఉంది. బిడ్ వేసిన ఫ్రాంఛైజీ సదరు ఆటగాడిని దక్కించుకోవడానికి మరోసారి బిడ్ వేసే అవకాశం ఇవ్వనున్నారు. ఉదాహరణకు సీఎస్కే ప్లేయర్‌ను ఆర్సీబీ రూ.15 కోట్లుకు వేలంలో సొంతం చేసుకుంది. ఆ సదరు ప్లేయర్‌ను సీఎస్కే తమ దగ్గర అందుబాటులో ఉన్న ఆర్‌టీఎమ్‌తో రూ.15 కోట్లు చెల్లించి తీసుకుంటామని ముందుకు రావచ్చు. అయితే సీఎస్కే అలా ముందుకు వచ్చిన సందర్భంలో.. ఆర్సీబీ ధరను మరింత పెంచుతామని వేలాన్ని కొనసాగించవచ్చు. అప్పుడు రూ.20 కోట్లు ధర పలికాడని అనుకుందాం. అప్పటికే ఆ ఆటగాడిని సీఎస్కే దక్కించుకోవాలంటే గరిష్టంగా పలికన రూ.20 కోట్లను వెచ్చించాల్సి ఉంటుది. లేదంటే రూ.20 కోట్లకు ఆ ప్లేయర్ ఆర్సీబీకి వెళ్తాడు.

# అభిషేక్ శర్మకు జాక్‌పాట్ తగిలింది!

ఫ్రాంచైజీలు తమ రిటైన్డ్ ప్లేయర్ జాబితాలను సమర్పించేందుకు అక్టోబర్ 31ని గడువుగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించింది. ఐపీఎల్ 2025 కోసం ఓ ఫ్రాంచైజీ ఆరుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకోవచ్చు. అందులో గరిష్టంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ ఉండాలి. ఆరుగురినినేరుగా రిటైన్ చేసుకోవచ్చు, లేదా ఆర్‌టీఎమ్ కార్డ్‌తో వేలంలో దక్కించుకోవచ్చు. రిటైన్ లిస్ట్‌ను సమర్పించడానికి ఫ్రాంచైజీలకు మరికొన్ని గంటలు మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు దాదాపుగా తమ రిటైన్ లిస్ట్‌ను ఖరారు చేశాయి. అయితే అధికారికంగా మాత్రం ప్రకటించకున్నా.. ప్లేయర్స్ లిస్ట్ మాత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ముగ్గరుని నేరుగా రిటైన్ చేసుకున్నట్లు



తెలుస్తోంది. ప్యాట్ కమిన్స్, హెన్రిచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ మొదటి మూడు ప్రాధాన్యత ప్లేయర్లుగా ఖరారు చేసింది. అయితే ఈ ముగ్గురికి ఎస్‌ఆర్‌హెచ్ సీఈవో కావ్య మారన్ నిర్ణీత ధర కంటే ఎక్కువగా ఆఫర్ చేసిందని సమాచారం. రూ.23 కోట్లు, రూ.18 కోట్లు, రూ.14 కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ట్రావిస్ హెడ్, నితీశ్ రెడ్డిని కూడా రిటైన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. అబ్దుల్ సమద్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా తీసుకోనుందట.అయిదుగురు క్లాప్డ్ ప్లేయర్లకు మాత్రమే ఛాన్స్ ఉండటంతో కీలక ప్లేయర్లు భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, వాషింగ్టన్ సుందర్‌లను సన్‌రైజర్స్ హైదరాబాద్ వదులుకోక తప్పదు. వీరిలో కొందరిని వేలంలో తిరిగి దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. సుందర్ కోసం ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ పోటీ పడనున్నట్లు సమాచారం. న్యూజిలాండ్ రెండో టెస్టులో సత్తాచాటిన సుందర్‌కు చోటు లేకపోవడం నిరాశ కలిగించే అంశమే. మరికొన్ని గంటల్లో ఫుల్ డీటెయిల్స్ తెలియరానున్నాయి.

# స్పోర్ట్స్

## మరోసారి ఆర్‌సీబీ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ!




ఐపీఎల్ 2025కి ముందు మెగా వేలం జరగనుంది. ఫ్రాంఛైజీలు తమ రిటెన్షన్ జాబితాను అక్టోబర్ 31 లోపు సమర్పించాల్సి ఉంది. తుది గడువుకు మరికొన్ని గంటలే ఉన్న నేపథ్యంలో అభిమానుల దృష్టి అంతా రిటెన్షన్ జాబితాపైనే ఉంది. ఏ ఫ్రాంచైజీ ఏయే ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటుంది, ఎవరిని వేలంలోకి వదిలేస్తుందన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. తుది గడువు సమీపిస్తున్నా కొద్దీ.. స్టార్ ఆటగాళ్ల చుట్టూ పలు ఆసక్తికర కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కెప్టెన్‌గా బాధ్యతలు అందుకోనున్నాడట. ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోవడానికి ఆర్‌సీబీ ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది. 2022 సీజన్ నుంచి బెంగళూరును డుప్లెసిస్ నడిపిస్తున్నాడు. గత మూడు సీజన్లలో రెండుసార్లు ప్లేఆఫ్స్‌కు చేర్చాడు కానీ.. 17 ఏళ్లుగా ఎదురుచూస్తున్న టైటిల్ కలను మాత్రం తీర్చలేకపోయాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ లూసియా కింగ్స్‌ను విజేతగా నిలబెట్టిన డుప్లెసిస్‌కు మరో అవకాశం ఇవ్వాలని చూసినా.. ఆర్‌సీబీ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మరో మూడేళ్లకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని యూటర్న్ తీసుకుంది.ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటెయిన్ చేసుకోకపోతే బెంగళూరుకు కొత్త కెప్టెన్ రావడం ఖాయం. గతంలో జట్టును నడిపించిన విరాట్ కోహ్లీ పేరే కెప్టెన్ రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకోవాలని వ్యూహాలు సిద్ధం చేసినా.. లక్నో ఆర్‌టీఎమ్ ఉపయోగించే అవకాశం ఉండటం, వేలంలో అతడికి భారీ డిమాండ్ ఉండే అవకాశాల నేపథ్యంలో బ్యాకప్ ప్లాన్ సిద్ధం చేసిందని తెలుస్తోంది. 2013 నుంచి 2021 వరకూ విరాట్ ఆర్‌సీబీకి సారథ్య బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే టైటిల్ మాత్రం అందించలేకపోయాడు. విరాట్ కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో డుప్లెసిస్ బాధ్యతలు అందుకున్నాడు. చూడాలి మరి ఆర్‌సీబీకి ఎవరు కెప్టెన్ అవుతారో.

# నెక్ట్స్ అంతా మనదే.!

## నాతో నాకే పోటీ అంటున్న మీనాక్షి చౌదరి



నెక్ట్స్ అంతా మనదే అంటుంది ఓ హీరోయిన్. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా నాదే అంటున్నారామె. రాబోయే సినిమాలన్నీ ఈ భామవే.పైగా స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతున్నారు ఆ భామ. మరి హీరోలందర్నీ టార్గెట్ చేస్తూ సైలెంట్ కిల్లర్ ఆఫ్ సౌత్ సినిమాగా మారిపోతున్న ఆ బ్యూటీ ఎవరో చూద్దామా..?కొందరు హీరోయిన్లకు అదృష్టం కాస్త ఆలస్యంగా తలుపు తడుతుంది. మీనాక్షి చౌదరి విషయంలోనూ ఇదే జరుగుతుందిప్పుడు. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదుతో హీరోయిన్‌గా పరిచయం అయిన ఈ బ్యూటీ..రవితేజ ఖిలాడీలో నటించారు. కానీ రెండూ ఫ్లాప్ అవ్వడంతో ఈమెపై చర్చ జరగలేదు. హిట్ 2 హిట్టైనా కరెక్ట్ బ్రేక్ అయితే రాలేదు ఈ బ్యూటీకి. శ్రీలీల జోరు కాస్త తగ్గుతుండటంతో మీనాక్షి పేరు గట్టిగా వినిపిస్తుందిప్పుడు. పైగా మొన్న గుంటూరు కారంలో శ్రీలీలతో పాటు నటించారు ఈ బ్యూటీ. ఇంపార్టెన్స్ లేని కారెక్టర్ ఇచ్చినా బానే రిజిష్టర్ అయ్యారు ఈ భామ. చేతి నిండా సినిమాలతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోతున్నారు మీనాక్షి.దీవాళికి లక్కీ భాస్కర్‌తో వస్తున్నారు. లక్కీ భాస్కర్‌తో పాటు విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ.. వరుణ్ తేజ్ పాన్ ఇండియన్ సినిమా మట్కా.. వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు మీనాక్షి చౌదరి GOAT సినిమాతో తమిళంలోనూ ఈమెకు క్రేజ్ పెరిగింది. ఒక్కో సినిమాకు కోటిన్నర వరకు పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తుంది. ఇవన్నీ హిట్టైతే అమ్మడి రేంజ్ మరింత పెరగడం ఖాయం.



# హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్థార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.




# నాగచైతన్య - శోభిత పెళ్లి డేట్ ఫిక్స్..?

టాలీవుడ్ స్టార్ నటుడు అక్కినేని నాగచైతన్య త్వరలో రెండో వివాహం చేసుకోబోతున్న విషయం తెలిసిందే. సమంతతో విడాకుల అనంతరం నటి శోభితా ధూళిపాళ్ల తో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇటీవలే వీరిద్దరి నిశ్చితార్థం కూడా పూర్తయింది. ఆగస్టు 8న హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో ఈ జంట సింపుల్‌గా ఎంగేజ్?మెంట్ చేసుకున్నారు. దీంతో అంతా వీరి పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు తెలిసింది. డిసెంబర్‌లో వీరు వివాహబంధంతో ఒక్కటి కాబోతున్నట్లు తాజా సమాచారం. డిసెంబర్ 4వ తేదీన వీరు గ్రాండ్‌గా వివాహం చేసుకోబోతున్నట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. డిసెంబర్ 2వ తేదీన సంగీత్, మూడో తేదీన మెహందీ, నాలుగో తేదీన పెళ్లి జరగనున్నట్లు తెలిసింది. డిసెంబర్ 10న గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా ఏర్పాటు చేసినట్లు టాక్. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన అక్కినేని నాగేశ్వరరావు నేషనల్ అవార్డ్స్ 2024 వేడుకలో ఈ విషయం బయటకు వచ్చినట్లు సమాచారం. పెళ్లి తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పెళ్లికి అతి తక్కువ మందిని మాత్రమే పిలబోతున్నట్లు సమాచారం. అయితే, వీరు డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకుంటారా..? లేక హైదరాబాద్‌లోనే చేసుకుంటారా..? అన్నదానిపై నెటిజన్లు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఫిలిం నగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్న కథనాల ప్రకారం రాజస్థాన్‌లో నాగచైతన్య-శోభిత ధూళిపాళ డెస్టినేషన్ వెడ్డింగ్‌కు ప్లాన్ చేశారట. ఇక దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది. ఇక పెళ్లి తంతులో భాగంగా ఇటీవలే శోభిత నివాసంలో పసుపు దంచే కార్యక్రమాన్ని కూడా సంప్రదాబద్ధంగా పూర్తి చేశారు. తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.

# రవితేజ, శ్రీలీల సినిమాకు మాస్ జాతర టైటిల్, ఫస్ట్ లుక్ అదిరింది

ధమాకా తర్వాత మళ్లీ ఆ రేంజ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నాడు టాలీవుడ్ యాక్టర్ రవితేజ . ఈ టాలెంటెడ్ యాక్టర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఆర్‌టీ 75 భాను బోగవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. దీపావళి సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మూవీ లవర్స్ రవితేజను మాస్ మహారాజా అని పిలుస్తుంటారని తెలిసిందే.ఈ చిత్రానికి రవితేజ మ్యానరిజాన్ని ప్రతిబింబించేలా మాస్ జాతర టైటిల్‌ను ఫైనల్ చేశారు. రవితేజ ఓ వైపు పిస్తోల్, మరోవైపు చేతిలో గంట పట్టుకొని ఉండగా.. బ్యాక్ డ్రాప్‌లో జాయింట్ వీల్ కనిపిస్తోంది. అవుట్ అండ్ అవుట్ మాస్ జాతర.. సూపర్ హైప్ క్రియేట్ చేసే వినోదంతో స్క్రీన్లు బద్దలు కాబోతున్నాయి. మాస్ జాతర 2025 మే 9న విడుదల కాబోతుందని తెలియజేశారు. ఈ సినిమాతో సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఆర్‌టీ75పై అంచనాలు పెంచేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.






# హైప్ పెంచేస్తున్న కాంతార హీరో రిషబ్ శెట్టి జై హనుమాన్ లుక్

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించాడు టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ తేజ సజ్జా హీరోగా నటించిన ఈ చిత్రానికి సీక్వెల్ జై హనుమాన్ వస్తున్న సంగతి తెలిసిందే. జై హనుమాన్ ప్రీ లుక్ ఒకటి విడుదల చేసి పాత్రలో ఎవరు కనిపించబోతున్నారన్నది సస్పెన్స్ పెట్టి క్యూరియాసిటీ పెంచేశారు ప్రశాంత్ వర్మ.దీపావళి సందర్భంగా జై హనుమాన్ ఫస్ట్ లుక్ విడుదల చేశాడు. హనుమాన్ పాత్రధారిగా కాంతార హీరో రిషబ్ శెట్టి కనిపించబోతున్నాడు. రిషబ్ శెట్టి హనుమంతుడిగా రాముడి ప్రతిమను పట్టుకొన్న లుక్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. మాటను నిలబెట్టుకోవడం ధర్మానికి మూలం. త్రేతాయుగం నుండి ఒక ప్రతిజ్ఞ.. కలియుగంలో నెరవేరుతుంది.. అంటూ హనుమంతుడి విధేయత, ధైర్యం, భక్తి, ఇతిహాసాన్ని మన ముందుకు తీసుకురాబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు. హనుమాన్ క్లైమాక్స్‌లో చివరి ఐదు నిమిషాలలో వచ్చే హైప్ ఏదైతే ఉందో అదే ఊపు జై హనుమాన్‌లో రెండు గంటలు ఉంటుందని వెల్లడించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు ప్రశాంత్ వర్మ. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్, రవిశంకర్ నిర్మిస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492